| | |
|---|---|
| **Headline:** IISL to rebrand its indices; CNX Nifty to be renamed Nifty 50 | |
| **Source:** Surya | **Date:** 24 September 2015 |

# రీబ్రాండింగ్ బాటలో ఐఐఎస్ఎల్

NIFTY 50
Stock of the nation

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి గ్రూప్‌కి చెందిన ఇండియా ఇండెక్స్ సర్వీసెస్ అండ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఐఐఎస్ఎల్) ఇప్పటివరకూ ఉన్న అన్ని ఐఐఎస్ఎల ఇండైసెస్‌ల రీబ్రాండింగ్‌కు పాల్పడాలని నిర్ణయించింది. వీటిలో సీఎన్ఎక్స్ నిఫ్టీ, సీఎనఎక్స్ 100, సీఎన్ఎక్స్ 200, సీఎన్ఎక్స్ 500, సీఎన్ఎక్స్ మిడ్ క్యాపి, సీఎన్ ఎక్స్ స్మాల్ క్యాపి వంటివి ఉన్నాయి. ఎన్ఎస్ఈలో ప్రధాన సంస్థ అయిన సీఎన్ఎక్స్ నిఫ్టీ ఇండెక్స్‌ను నిఫ్టీ ఇండెక్స్‌గా రీబ్రాండ్ చేస్తారు. ఎన్నో సంవత్సరాలుగా నిఫ్టీ 50 దేశీయంగానూ, అంతర్జాతీయంగానూ భారత ఈక్విటీ మార్కెట్‌కు పర్యాయపదంగా మారింది. నిఫ్టీని ఐఐఎస్ఎల్ ఇండైసెస్‌లలో చేర్చడం ప్రపంచ వ్యాప్తంగా నిఫ్టీ సంబంధిత ప్రోడక్ట్స్ ఆమోదయోగ్యత పెరగగలదని భావిస్తున్నారు. నిఫ్టీ ఇండైసెస్‌లో పెరుగుతూ వస్తున్న భాగస్వామ్యం భారత మార్కెట్‌లపై ఆసక్తి పెరగబోతోందన్న దానికి ఒక నిదర్శనమని ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ చిత్రా రామకృష్ణ తెలిపారు.